بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 08 Aug 2025 (Telugu)

# మక్కా విజయ యుద్ధం నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.08.2025 తేదీన – హదీఖతుల్ మహ్దీ, (వార్షిక బహిరంగల సభల ప్రాంగణం) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ ○ اِیَّاکَ نَعۡبُدُ وَ اِیَّاکَ نَسۡتَعِیۡنُ ○ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ ○ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَ لَا الضَّآلِّیۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహు ల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

(యు.కె. వార్షిక) సభల కంటే ముందు మక్కా విజయానికి సంబంధించిన సంఘటనలు ప్రస్తావించ బడుతుండెను. నేను ఇస్లాం తీవ్ర వ్యతిరేకులైన కొందరి ఇస్లాం స్వీకారాన్ని ప్రస్తావించి ఉంటిని. వారిలో ఇంకొందరు కూడా ఉన్నారు.

వహ్షీ బిన్ హర్బ్ ఉహద్ యుద్ధంలో హజ్రత్ హంజ రజియల్లాహు అన్హును షహీద్ (హత్య) చేసెను. కావున మక్కా విజయం తర్వాత ఇతడు తాయిఫ్ నగరాకిని పారిపోయెను. తాయిఫ్ పౌరులు ఇస్లాం స్వీకరించినప్పుడు ఇతడు కూడా వచ్చి ఇస్లాం స్వీకరించెను. అతడు ఇస్లాం స్వీకరించినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇతనితో ఇట్లనిరి. నువ్వు నీ ముఖాన్ని నాకు కనపడకుండా దాచుకొనుట నీకు సాధ్యమేనా? అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు ముసైలమా కజ్జాబ్ తిరుగుబాటుకు పాల్పడెను. హజ్రత్ హంజ రజియల్లాహు అన్హు హత్య మచ్చను తొలగించుకొను ఉద్దేశంతో వహ్షీ ముసైలమాకు వ్యతిరేకంగా సంభవించిన యుద్ధంలో పాల్గొనెను. యుద్ధం జరుగుతున్నప్పుడు వహ్షీ తన బల్లెంతో ములైసమాపై దాడి చేసెను. తద్వారా అతడు హతమయ్యెను.

ఇదే విధంగా అమ్ర్ బిన్ హాషిమ్ గారి దాసి సారహ్ కూడ ఉండెను. ఆమె ఒక గాయకురాలు. మక్కా విజయం కంటే ముందు ఆమె దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో సహాయాన్ని అభ్యర్థించెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెను ఇట్లు ప్రశ్నించిరి. నీ పాటలకు ఏమైంది. ఆమె బదులుగా ఇట్లనెను. బద్ర్ యుద్ధంలో ఖురైష్ నాయకులు హతమైన తర్వాత మక్కా పౌరులు పాటలను వినడం మానేశారు. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఒంటె మోయగలిగేంత ధాన్యం ఆమెకు ప్రసాదించారు. అయినను ఆమె ఇస్లాంకు విరుద్ధంగా పాటలు పాడడాన్ని వీడలేదు. ఇదే మహిళ దగ్గర హాతిబ్ ఉత్తరం లభించెను. తర్వాత ఆమె ఇస్లాం స్వీకరించెను. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ వరకు జీవించెను.

ఇదే విధంగా మరొకరు అబ్నె ఖతల్ గారి దాసి ఫరత్నా కూడ ఉండెను. ఈమె కూడా వారి సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అవమానిత పద్యాలు పాడేది.

ఇంకా మక్కాలో లోకప్రియుడైన నాయకుడు హారిస్ బిన్ హిషామ్ కూడా ఉండెను. తండ్రి తరపున

అబూజహల్‌కు సోదరుడు. హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) సోదరి ఇతని భార్య. మక్కా విజయం సందర్భంన ఇతడు మరియు అబ్దుల్లాహ్ బిన్ రబీఅ హ్రజత్ ఉమ్మె హానీ రజియల్లాహు అన్‌హా గృహంలో ప్రవేశించిరి. హ్రజత్ ఉమ్మె హానీ రజియల్లాహు అన్‌హా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు మనవి చేసిరి. నేను వారికి ఆశ్రయమిచ్చాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. నువ్వు ఎవరికి ఆశ్రయమిచ్చావో మేము కూడా వారికి ఆశ్రయమిచ్చాము. కొన్ని రోజుల తర్వాత వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో హాజరై కలిమా షహాదత్ పఠించి ఇస్లాం స్వీకరించిరి. ప్రతిస్పందనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్‌కే సకల సంకీర్తనములు. హారిస్! నీ లాంటి వ్యక్తి ఇస్లాం నుండి ఎలా దూరముండగలడు. హారిస్ ఇట్లు సమాధామనిచ్చెను. అల్లాహ్ ప్రమాణంగా! ఇస్లాం నుండి దూరముండడం సాధ్యం కాదు.

ఇలాగే సుహైల్ బిన్ అమ్‌ర్ ఇస్లాం స్వీకరించిన సంఘటన గలదు. హుదైబియా ఒప్పందం కుదుర్చు కోవాడనికి ఇతడు ఖురైష్ తరపున ప్రతినిధిగా వచ్చి ఉండెను. ఇతడు స్వయంగా ఇట్లు తెలిపెను. మక్కా విజయం తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తిగా విజేతగా నిలిచినప్పుడు నేను నన్ను నా ఇంట్లో బంధించుకున్నాను. నా కొరకు శరణం కోరడానికి నా కుమారుణ్ణి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపించాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శరణమిస్తూ ఇట్లనిరి. సుహైల్ లాంటి బుద్ధిమంతుడు, గౌరవం గల వ్యక్తి చాలా కాలం వరకు ఇస్లాం నుండి దూరముండలేడు. సుహైల్‌కు సమాచారం లభించినప్పుడు వారిట్లు అభిప్రాయపడిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బాల్యంలోనే కాదు ఇప్పుడు ఈ వయసులో కూడ ఉపకారిగానే ఉన్నారు. విగ్రహారాధకుని స్థితిలోనే వీరు హునైన్ యుద్ధంలో పాల్గొనిరి. హునైన్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు వీరు ఇస్లాం స్వీకరించిరి. వీరి గురించి ఇట్లు వివరాలు లభిస్తున్నాయి. మక్కా విజయం సందర్భంన ఇస్లాం స్వీకరించిన ఖురైష్ నాయకులలో అందరికంటే ఎక్కువ నమాజ్, ఉపావాసాలకు కట్టుబడి ఉండేవారు, దాన ధర్మాలలో సుహైల్‌ను మించిన వ్యక్తి మరొకరు లేకుండెను, తరచుగా రోధించేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ పఠిస్తున్నప్పుడు అధికంగా ఏడ్చేవారు.

సుహైల్ బిన్ అమ్‌ర్ మరో ఘన కార్యం ఇట్లు ప్రస్తావించబడుతుంది. అదేమనగా సుహైల్ ఖురైష్‌లలో అద్భుత ప్రసంగీకునిగా పేరుగాంచెను. వీరు బద్‌ర్ యుద్ధంలో అవిశ్వాసుని స్థితిలోనే ముస్లింల చేతిలో బంధించబడిరి. వీరు తమ పెదవులపై గుర్తు పెట్టుకొనిరి. ఈ సందర్భంన హ్రజత్ ఉమర్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు మనవి చేసిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఇతను గుర్తు పెట్టుకున్న చోట అనగా ఇతని ముందటి రెండు దంతాలను తీయించండి. ఫలితంగా ఇతడు మీకు సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా ప్రసంగించుటకు ఎన్నడు నిలబడలేడు. ఇతని దంతాలను పీకి వేయండి. దంతాలు లేనందున ఇతడు మంచిగా మాట్లాడలేడు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ఉమర్! ఇతణ్ణి విస్మరించు. మీరు ఇతణ్ణి ప్రశంసించే స్థాయిలో ఇతడు నిలబడే సమయం దగ్గర్లోనే ఉంది. హ్రజత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు అతనికి శిక్ష ఇప్పించుటకు ఆశించిరి. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతణ్ణి ఏమియును నిందించకండి అనిరి. ఒకప్పుడు ఇతను మాట్లాడిన మాటల వలన ఇతణ్ణి మీరు ప్రసంశించే సందర్భం వచ్చును. మొత్తమ్మీద ఆ సందర్భం ఒకప్పుడు రానే వచ్చెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు మక్కా పౌరులు విశ్వాసంలో కొనసాగుటకు అనుమానంలో పడిరి. మక్కా పౌరులు ఇస్లాంను వీడుతున్నట్లు ఖురైష్ చూసిరి, తద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరపున మక్కా కొరకు పాలకునిగా నియమించబడిన అతాబ్ బిన్ ఉసైద్

ఉమవీ (రజి) దాక్కొనిరి. అంతగా పరిస్థితి క్లిష్టంగా మారెను. అప్పుడు హజ్రత్ సుహైల్ బిన్ అమ్ర్ (రజి) ప్రసంగించుటకు నిలబడి ఇట్లనిరి. ఓ ఖురైష్ ప్రజలారా! చివరల్లో మీరు ఇస్లాంను స్వీకరించారు. చివర్లో ఇస్లాం స్వీకరించి అందరి కంటే ముందుగా ఇస్లాంను వీడిన వారిగా మారకండి. దేవుని ప్రమాణంగా! చంద్రుడు, సూర్యుడు ఉదయించి అస్తమించే వరకు వెళ్తున్నట్లే ఈ ధర్మం కూడా వ్యాపించును. ఈ విధంగా వారు అనగా సుహైల్ బిన్ అమ్ర్ (రజి) ఒక సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగం మక్కా పౌరులను ఆకట్టుకొనెను. తద్వారా వారు స్థిరంగా ఉండిరి. దాక్కొన్న హజ్రత్ అతాబ్ బిన్ ఉసైద్ ఉమవీ (రజి)ను పిలవడం జరిగింది. ఫలితంగా ఖురైష్‌లు ఇస్లాంపై స్థిరంగా నిలబడిరి.

ఇలాగే హజ్రత్ ఉత్బా, ముఅతబ్ ఇస్లాం స్వీకరణ గురించి ఇట్లు వ్రాయబడెను. హజ్రత్ అబ్బాస్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మక్కా విజయం రోజున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూ లహబ్ కుమారులైన ఉత్బా, ముఅతబ్ గురించి ప్రశ్నించినప్పుడు ఇతర విగ్రహారాధకుల వలె వీరు కూడ ప్రక్కకు తప్పుకున్నారని అన్నాను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు హజ్రత్ అబ్బాస్ (రజి) వారిని తీసుకొని వచ్చిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇస్లాం వైపు ఆహ్వానించగా వారు ఇస్లాంను స్వీకరించి, ఇద్దరూ బైఅత్ ప్రతిజ్ఞ చేసిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి వారి చేతులను పట్టుకొని వారిని హజ్రె అస్వద్ మరియు కాబా తలుపుల మధ్య నున్న దైవ గృహ గోడ అయిన 'ముల్తజిమ్' అనే ప్రదేశానికి తీసుకొని వచ్చిరి. దీనిని హత్తుకొని ప్రార్థన చేయుట ప్రాచీన పద్ధతి. ప్రార్థనలు ఆమోదించబడే ప్రత్యేక స్థలమిది. కొంచెం సమయం వరకు ప్రార్థన చేసిన తర్వాత తిరిగి వచ్చిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ముఖంలో ఆనందం కనిపిస్తుండెను. హజ్రత్ అబ్బాస్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ తమిరిని సంతోషంగా ఉంచు గాక! మీ ముఖంలో ఆనంద కాంతుల ప్రభావాన్ని చూస్తున్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా దేవునితో నా చిన్నాన ఇద్దరు కుమారులను అడిగినాను. కావున అతడు నాకు వీరిని ప్రసాదించెను.

ఇంకా సఫ్వాన్ బిన్ ఉమయ్యా ఇస్లాం స్వీకరణ సంఘటన గలదు. సఫ్వాన్ బిన్ ఉమయ్యా మక్కా నాయకుడు మరియు ఉమయ్యా బిన్ ఖల్ఫ్ కుమారుడు. బద్ర్ యుద్ధం తర్వాత ఇతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కుట్ర పన్నెను. మక్కా విజయం సందర్భంన హజ్రత్ ఉమైర్ బిన్ వహబ్ (రజి) ఇతని కొరకు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో శరణం కొరకు మనవి చేసెను. దానిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదించిరి. సఫ్వాన్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఇట్లనెను. నేను ఇప్పటికిప్పుడు ఇస్లాంను స్వీకరించదలచ లేదు. అనంతరం కొంత గడువు కోరెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్, హునైన్ యుద్ధాల తర్వాత యుద్ధ శత్రువుల సామాగ్రిని పంచి పెట్టినప్పుడు సఫ్వాన్ మేకలు, గొర్రెలతో నిండి ఉన్న ఒక లోయను చూసి ఆశ్చర్యానికి గురయ్యెను. అతని పరిస్థితిని చూసి వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లడిగిరి. ఈ లోయ మరియు ఇందులో ఉన్నదంతయు నీదే. దీనిని తీసుకెళ్ళుము. సఫ్వాన్ ఆయా ధనాన్ని మొత్తం వశపరచుకొనెను. ఎంత గొప్ప పద్ధతిలో ప్రవక్త మనసు దానం చేస్తుందో అంత గొప్పగా మరెవరు చేయలేరు. దీనితో ప్రభావితమై అతడక్కడే ఇస్లాంను స్వీకరించెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మక్కా విజయం సందర్భంన ఇస్లాం స్వీకరించిన ఈ మక్కా నాయకులు తర్వాత తమ జీవితాలలో ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక విప్లవాన్ని సృష్టించుకున్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్‌హు దీనిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. హజ్రత్ ఉమర్ (రజి) తమ ఖిలాఫత్ హయాంలో ఒక సారి

మక్కాకు వచ్చారు. కోల్పోయిన తమ గౌరవ, మర్యాదలను పొందాలనే ఉద్దేశంతో నగర పెద్ద పెద్ద నాయకులు వారితో భేటి అగుటకు వచ్చిరి. ఇంకా వారితో ఈ నాయకులు మాట్లాడుతుండగానే ఆరంభంలో విశ్వాసం ప్రకటించిన బానిసలు ఆ సమావేశానికి ఒకరి తర్వాత ఒకరు రావడం మొదలు పెట్టారు. ఈ పాత విశ్వాసులు వస్తున్నప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఈ నాయకులతో ఇట్లనేవారు. మీరు కొంచెం వెనక్కి జరగండి. వీరిని (అనగా బానిసలను) ముందట కూర్చోనివ్వండి. వెనక్కి జరుగుతు జరుగుతు చివరికి ఆ నాయకులు పాదరక్షల వద్ద కూర్చోవలసి వచ్చెను. వారీ విషయాన్ని భరించలేక బయటకు వెళ్లిపోయారు. బయటకు వెళ్లిన తర్వాత వారు పరస్పరం ఇట్లు ఫిర్యాదు చేసుకోసాగిరి. చూడండి! నేడు మనకు ఎంత అవమానం, అగౌరవం కలిగింది. బదులుగా వారిలోని ఒక నవయువకుడు ఇట్లనెను. ఇందులో హజ్రత్ ఉమర్ (రజి) గారి తప్పేమి లేదు. ఇది మన తాత ముత్తాతల తప్పిదం. దాని శిక్ష మనకిప్పుడు లభించింది. అతని ఈ మాట విని ఒకరినొకరు ఇట్లు అడిగినారు. ఈ అవమానాన్ని తుడిచివేయడానికి ఏదైనా మార్గం ఉందా? కావున అందరు పరస్పరం చర్చించుకొని హజ్రత్ ఉమర్ (రజి) సన్నిధికి మరల తిరిగి వచ్చిరి. వారీ విషయాన్ని వివరించినప్పుడు దుఃఖం ఎక్కువైనందున హజ్రత్ ఉమర్ (రజి) ఏమియును మాట్లాడలేక పోయారు. వారు (రజి) చెయ్యి మాత్రమే లేపి ఉత్తరం వైపు సంజ్ఞ చేసిరి. దాని అర్థమేమనగా ఉత్తరాన అనగా సిరియాలో కొన్ని ఇస్లామీ యుద్ధాలు జరుగుతున్నవి. మీరు ఆయా యుద్ధాలలో పాల్గొన్నచో మీ అవమానం తొలగిపోయే అవకాశమున్నది. కావున ఆ నాయకులు అక్కడి నుండి లేచి వెంటనే ఆయా యుద్ధాలలో పాల్గొనుటకు బయలు దేరిరి. చరిత్ర కథనాల ప్రకారం వారిలోని ఒక్కరంటే ఒక్కరు ప్రాణాలతో తిరిగి రాలేదు. అందరికందరు అక్కడే అమరులైనారు. ఈ విధంగా వారు తమ వంశాల పేరున ఉన్న అవమాన మచ్చను దూరం చేసిరి.

ప్రజల హృదయాల నుండి విగ్రహాల కల్పిత భయాన్ని తొలగించడానికి మక్కా విజయం తర్వాత అవిశ్వాసుల విగ్రహాల స్థావరాలను ధ్వంసం చేయాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

ఇంకా మరికొన్ని సంఘటనలు ఉన్నాయి. వాటిని తర్వాత ప్రస్తావింతును. ఇన్షాఅల్లాహ్.

ముగింపులో హుజూరె అన్వర్ ఇద్దరు మృతులు అనగా జామ్ షోరో హైద్రాబాద్ నివాసులైన గౌ॥ చౌద్రీ అబ్దుల్ ఘఫూర్ వల్దు చౌద్రీ గులాం ఖాదిర్ గారి మరియు కర్తార్‌పూర్, ఫైసలాబాద్ నివాసులైన ముహమ్మద్ అలీ గారి సద్గుణాలను ప్రస్తావించి, క్షమించబడుటకు, స్థాయి అంతస్థుల పెరుగుదలకు దుఆ చేసి, వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ